పర్యటనలంటే ఇష్టమా? అదే ఉద్యోగమైతే!



ప్రపంచాన్ని చుట్టేయాలన్నది చాలామందికి కల. కానీ రకరకాలైన కారణాలతో వృత్తి ఉద్యోగాల్లో తలమునకలై నలిగిపోతూ ఉంటారు. అనుకున్నట్టుగా దూర ప్రాంతాలకు వెళ్లలేక, చేస్తున్న పని మూసగా అయిపోయి, సెలవులు దొరక్క ఇబ్బంది పడుతుంటారు. అలా కాకుండా పనిలోనే పర్యటించే అవకాశం ఉంటే భలే బాగుంటుంది కదా! అలా చేసే వీలున్నవే ఈ కెరియర్లన్నీ. వీటిలో ఉద్యోగాలు మీకు చాలాచోట్ల పర్యటించే అవకాశం కల్పించడమే కాదు.. చక్కని వేతనాలనూ, గౌరవప్రదమైన జీతభత్యాలనూ అందించగలవు. మరి అవేంటో చూసేద్దామా..

ట్రావెల్ రైటర్

ట్రావెలింగ్ రైటర్లు ఒక ప్రదేశాన్ని పూర్తిస్థాయిలో తెలుసుకుని వారి అనుభవాలను అందంగా రాస్తారు. అక్కడకు వెళ్లాలి అనుకునే పర్యటకులకు వీరి రాత ఒక గైడ్‌లా పనిచేస్తుంది. ఇలా ఫ్రీలాన్సర్‌గా అయినా చేయవచ్చు, లేదా ఏదైనా పబ్లిషింగ్ హౌస్, మ్యాగజీన్, వెబ్‌సైట్ వంటి వాటికి రాయవచ్చు. ఈ రచయితలు గైడ్ బుక్స్, రివ్యూలు, ట్రావెల్ ఫీచర్లు, సోషల్ మీడియా పోస్టులు.. ఇలా అనేక విధాలైన కంటెంట్ సృష్టిస్తారు. మొదట్లో పర్యటన ఖర్చులు ఇచ్చి రాయించుకునే సంస్థలు దొరకడం కాస్త కష్టమైనా.. అనుభవం, గుర్తింపు పెరిగేకొద్దీ మంచి లాభాలు ఆర్జించవచ్చు.

ఎలా?: ఏదైనా కనీస డిగ్రీ పూర్తిచేయాలి. జర్నలిజం, ఇంగ్లిష్ లాంగ్వేజ్, ట్రావెల్ అండ్ టూరిజం, హిస్టరీ వంటివి చదవడం మరింత ఉపకరిస్తుంది. రాయడం సాధన చేయాలి. వివిధ సంస్థల్లో ట్రావెల్ రైటింగ్ పొజిషన్స్‌కు దరఖాస్తు చేయడం ద్వారా ఉద్యోగం సంపాదించవచ్చు. సొంతంగా సోషల్ మీడియా ఖాతాలు నిర్వహించుకోవడం ద్వారా పాఠకులకు మరింత చేరువ కావొచ్చు.

ఫొటోగ్రాఫర్

ఫొటోగ్రఫీ ట్రావెలర్స్‌కి అత్యంత నచ్చే వృత్తి. వెడ్డింగ్, పార్టీ, ఏరియల్, ఇండస్ట్రియల్, మోడలింగ్, వైల్డ్‌లైఫ్ ఫొటోగ్రఫీ.. ఇలా విభాగం ఏదైనా సరే, వివిధ ప్రదేశాలు తిరిగి చూసే అవకాశం దొరుకుతుంది. ఆన్‌లైన్‌లో ఫొటోలను అమ్మకానికి పెట్టడం, లేదా రైటర్ల మాదిరిగానే పబ్లిషింగ్ హౌసెస్, మ్యాగజీన్స్, వెబ్‌సైట్స్ వంటి వాటికి పనిచేయడం ద్వారా ఆదాయం అందుకోవచ్చు.

● ఫొటోగ్రఫీ నేర్చుకోవడానికి మన దేశంలో చాలా ప్రముఖ సంస్థలు ప్రొఫెషనల్ కోర్సులు అందిస్తున్నాయి. ఏ విభాగంలో ఆసక్తి ఉందనేది గుర్తించి కోర్సు ఎన్నుకోవడం ముఖ్యం. అందులో భాగంగానే ఎక్విప్‌మెంట్‌ను ఆపరేట్ చేయడం కూడా నేర్చిస్తారు. రకరకాలైన ఫొటోలు తీయడం ద్వారా పోర్ట్‌ఫోలియో నిర్మించుకుని సోషల్ మీడియా ద్వారా వీక్షకులకు, సంస్థలకు మరింత చేరువ కావొచ్చు.

ఇండియన్ ఫారిన్ సర్వీస్

యూపీఎస్సీ ద్వారా ఏటా నిర్వహించే సివిల్ సర్వీసెస్ పరీక్ష రాసి ఐఎఫ్ఎస్ (ఇండియన్ ఫారిన్ సర్వీస్)కు ఎంపికైన అభ్యర్థులకు దేశవిదేశాల్లో పర్యటించాల్సిన అవసరం ఉంటుంది. హై కమిషన్స్, ఎంబసీలు, కాన్సులేట్స్... ఇలా అనేక చోట్ల దేశ సేవలో వీరు పాలుపంచుకుంటారు. ఇతర దేశాలు, అంతర్జాతీయ సమాజంతో మంచి బంధాలు నెలకొల్పేలా చూడటం.. వివిధ ప్రాంతాల్లో దేశానికి ప్రతినిధిగా పనిచేయడంతోపాటు.. అంతర్జాతీయ స్థాయిలో మన గొంతుక బలంగా వినిపించే అవకాశం దొరుకుతుంది.

ఎలా?: యూపీఎస్సీ ఏటా నిర్వహించే సివిల్ సర్వీసెస్ పరీక్షలో మంచి ర్యాంకు సాధించడం ద్వారా ఈ ఉద్యోగాన్ని కైవసం చేసుకోవచ్చు. ఈ పరీక్ష తదుపరి నోటిఫికేషన్ 2024లో వెలువడనుంది.

ఈవెంట్ మేనేజ్‌మెంట్

వివిధ ప్రాంతాల్లో జరిగే రకరకాలైన ఈవెంట్లను నిర్వహించే మేనేజ్‌మెంట్ కంపెనీల్లో చేరడం ద్వారా చాలా చోట్ల పర్యటించే వీలు కలుగుతుంది. ఈ ఉద్యోగంలో మీ మేనేజ్‌మెంట్ నైపుణ్యాలు చూపించడంతోపాటు దేశవిదేశీ టూర్లు వేయొచ్చు. వందలు, వేలాది మంది పాల్గొనే కార్పొరేట్, ప్రైవేట్, గవర్నమెంట్, పొలిటికల్ ఈవెంట్లు కావడంతో జాగ్రత్తగా నిర్వహించాల్సిన బాధ్యత మనపై ఉంటుంది. అదే సమయంలో సమాజంలో ఉన్నతశ్రేణి పరిచయాలు కలిగే అవకాశం దొరుకుతుంది.

● తెలుగు రాష్ట్రాల్లో వివిధ యూనివర్సిటీలు, కాలేజీలు, ప్రైవేటు ఇన్‌స్టిట్యూట్లు అందిస్తున్న ఈవెంట్ మేనేజ్‌మెంట్ డిగ్రీలను అభ్యసించడం ద్వారా ఈ రంగంలోకి ప్రవేశించవచ్చు. ఇందుకోసం నిర్వహణ, సమస్యా పరిష్కారం, సృజనాత్మక, కమ్యూనికేషన్, నెట్‌వర్కింగ్, నెగోషియేషన్, బడ్జెటింగ్, మల్టీటాస్కింగ్ నైపుణ్యాలు అభివృద్ధి చేసుకోవాలి.

ఫ్లైట్ అటెండెంట్

విమాన ప్రయాణాలు ఆస్వాదించేవారికి ఫ్లైట్ అటెండెంట్/ఎయిర్ హోస్టెస్ ఉద్యోగం చాలా నచ్చుతుంది. ఫ్లైట్‌లో ప్రయాణికుల అవసరాలు - రక్షణ, విమాన పరిశుభ్రత, ఇతర ముఖ్య విధులన్నీ చూసుకోవడం వీరి బాధ్యత. డొమెస్టిక్ ఎయిర్‌లైన్స్ కంటే కూడా ఇంటర్నేషనల్ ఎయిర్‌లైన్స్‌లో ఉద్యోగం చేసేవారికి వివిధ ప్రదేశాలు చూసే అవకాశం ఎక్కువ. చక్కని జీతభత్యాలతోపాటు నక్షత్ర హోటళ్లలో బస, వివిధ ప్రాంతాల్లో పర్యటించే అవకాశం ఉంటుంది.

ఎలా?: ప్లస్‌టూ తర్వాత అండర్ గ్రాడ్యుయేట్ డిప్లొమా, లేదా డిగ్రీ చేసే వీలుంది. బీబీఏ ఏవియేషన్, బ్యాచిలర్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్, పీజీలో ఎమ్మెస్సీ ఏవియేషన్, హోటల్ మేనేజ్‌మెంట్ చేసిన వారు ఎయిర్‌లైన్స్‌లో ఈ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఎంపికైన వారికి పూర్తిస్థాయి శిక్షణ అందించిన అనంతరం కంపెనీలు ఉద్యోగాల్లోకి తీసుకుంటాయి.

బ్లాగర్స్/వ్లాగర్స్

ట్రావెల్ వీడియోలు, బ్లాగ్స్/వ్లాగ్స్ ద్వారా సొంతంగా పనిచేసుకోవచ్చు, లేదా ఇతర కంపెనీలు, సంస్థల కోసం కూడా చేసే వీలుంటుంది. సోషల్ మీడియా, యూట్యూబ్ ద్వారా ట్రావెల్ ఇన్‌ఫ్లుయెన్సర్‌గా కూడా మారవచ్చు. మీకు నచ్చిన ప్రదేశాలు పర్యటనలు చేస్తూనే ఆదాయం, ఇతర అవకాశాలు పొందవచ్చు.

● ఒకప్పుడు ఇన్‌ఫ్లుయెన్సర్లు సొంతంగా చేసేవారు కానీ ఇప్పుడు కొత్తగా ఎవరైనా ఈ రంగంలో రాణించాలంటే చాలా కోర్సులు అందుబాటులో ఉన్నాయి. కోర్సెరా, యుడెమీ, స్కిల్‌షేర్ వంటి దాదాపు అన్ని రకాలైన ఆన్‌లైన్ లెర్నింగ్ ప్లాట్‌ఫామ్స్‌లోనూ వ్లాగ్స్ చేయడం, వాటిని మార్కెటింగ్ చేసుకోవడం, పూర్తిస్థాయి కెరియర్‌లా ఆదాయం పొందడం, ఇంకా మంచి అవకాశాలు అందుకోవడం.. ఇలా ప్రతి దశనూ క్షుణ్ణంగా నేర్చుకునే వీలుంది. కొన్నిచోట్ల ఉచిత కోర్సులు కూడా లభిస్తున్నాయి, వీటి ద్వారా అభ్యసించవచ్చు.



ట్రావెల్ కన్సల్టెంట్

హోటల్స్, ట్రావెల్ వెబ్‌సైట్స్ వంటి సంస్థలు ట్రావెల్ కన్సల్టెంట్లను నియమించుకుంటాయి. వీరు వ్యక్తులు - సంస్థలకు ప్రయాణాల్లో సహాయకారులుగా ఉండటం, డొమెస్టిక్, ఇంటర్నేషనల్ ట్రిప్స్‌ను నిర్వహించడం, వారి పర్యటన అవసరాలను తెలుసుకుని అందుకు తగిన విధంగా వారికి గైడ్ చేయడం వంటి విధులుంటాయి.

● ఇంటర్ తర్వాత ఈ ట్రావెలింగ్ కోర్సులు చేసేందుకు వీలుంది. బీటీటీఎం (బ్యాచిలర్ ఆఫ్ టూరిజం అండ్ ట్రావెల్ మేనేజ్‌మెంట్), ఎంటీహెచ్ఎం (మాస్టర్ ఆఫ్ టూరిజం అండ్ హోటల్ మేనేజ్‌మెంట్) వంటి అనేక కోర్సులు చేసే వీలుంది. ట్రావెల్ కన్సల్టెంట్‌గా సొంతంగా వ్యాపారం పెట్టుకున్నా, కార్పొరేట్ పరిశ్రమలో పనిచేసినా అవకాశాలు బాగుంటాయి. ఇందులో సీటీఏ (సర్టిఫైడ్ ట్రావెల్ అసోసియేట్), సీటీసీ (సర్టిఫైడ్ ట్రావెల్ కౌన్సెలర్) అనే రెండు రకాలైన సర్టిఫికేషన్స్ ఉన్నాయి. నియామకాలను అనుసరించి పరిశ్రమలో కొంత అనుభవం తర్వాత వీటి కోసం దరఖాస్తు చేసుకోవచ్చు.

క్రూయిజ్‌లలో..

నెలల తరబడి ప్రయాణాల్లో ఉన్నా ఫర్వాలేదు అనుకునే వారికి క్రూయిజ్‌లలో పనిచేయడం నచ్చుతుంది. ఈ సమయంలో భోజనం, వసతి ఉచితంగా లభించడమే కాకుండా మంచి జీతభత్యాలు కూడా అందుకోవచ్చు. ఇది కొత్త వారిని కలిసేందుకు అవకాశం ఇవ్వడమే కాదు.. మంచి అనుభవాలను మిగల్చగల వృత్తి. దీనికి పాస్‌పోర్ట్ ఉండటం తప్పనిసరి, దాంతోపాటు సముద్రం మీద అధిక సమయం గడపగలిగేలా ఆరోగ్యంగా ఉండాలి.

ఎలా?: క్రూయిజ్ లైన్‌కు నేరుగా వెబ్‌సైట్‌ల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. నియమ నిబంధనలు అనుసరించి నియామకాలు ఉంటాయి. కన్సల్టెన్సీల ద్వారా కూడా చేరవచ్చు. ఇందులో మెరైన్ ఆపరేషన్స్, సర్వీస్ ఆపరేషన్స్ పేరుతో డెక్, మేనేజ్‌మెంట్, అడ్మినిస్ట్రేషన్, లాండ్ బేస్డ్, టెక్నికల్, రెస్టారెంట్ - స్పా, ఇలా అనేక రకాలైన విభాగాలుంటాయి. విద్యార్హత, ఆసక్తిని అనుసరించి ఎంచుకోవచ్చు.

నోటిఫికేషన్స్

ప్రవేశాలు

ట్రాన్స్‌ప్లాంట్ కోఆర్డినేటర్ ప్రోగ్రామ్

హైదరాబాద్‌లోని నిమ్స్.. నెఫ్రాలజీలో ట్రాన్స్‌ప్లాంట్ కోఆర్డినేటర్ ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
సీట్లు: 04. **వ్యవధి:** ఒక సంవత్సరం.
అర్హత: బీఎస్సీ (నర్సింగ్), బీఎస్సీ (సైకాలజీ), బీఎస్సీ (లైఫ్ సైన్సెస్), బీఎస్సీ (డయాలసిస్ టెక్నాలజీ), ఎంబీబీఎస్/ ఎండీ (హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్)లలో ఏదో ఒకటి.
వయసు: డిసెంబర్ 31, 2023 నాటికి 20- 50 ఏళ్ల మధ్య.
ఎంపిక: ప్రవేశ పరీక్షలో మెరిట్ ఆధారంగా.
రిజిస్ట్రేషన్ ఫీజు: ఓసీ, బీసీ అభ్యర్థులకు రూ.5,000; ఎస్సీ/ ఎస్టీ అభ్యర్థులకు రూ.4,000.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 09-09-2023.
ప్రవేశ పరీక్ష తేదీ: 22-09-2023.
తరగతుల ప్రారంభం: 10-10-2023.
వెబ్‌సైట్: https://www.nims.edu.in/

కేయూ దూరవిద్యలో యూజీ, పీజీ

వరంగల్‌లోని కాకతీయ వర్సిటీ, స్కూల్ ఆఫ్ డిస్టెన్స్ లెర్నింగ్ అండ్ కంటిన్యూయింగ్ ఎడ్యుకేషన్ దూరవిద్య విధానంలో వివిధ కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
1. డిగ్రీ: బీకాం(జనరల్)/ బీకాం (కంప్యూటర్స్)/ బీబీఏ/ బీఎస్సీ (మ్యాథ్స్/ స్టాటిస్టిక్స్/ కంప్యూటర్ సైన్స్)/ బీఎల్ఐఎస్సీ. వ్యవధి: మూడేళ్లు.
2. పీజీ: ఎంఏ (ఇంగ్లిష్/ హిందీ/ సంస్కృతం/ చరిత్ర/ ఎకనామిక్స్/ పొలిటికల్ సైన్స్/ ఆర్‌డీ/ సోషియాలజీ), ఎంఏ హెచ్‌ఆర్ఎం/ ఎంకాం/ ఎంఎస్‌డబ్ల్యూ/ ఎంఏ జేఎంసీ/ ఎంఎస్సీ (బోటనీ/ కెమిస్ట్రీ/ ఫిజిక్స్). వ్యవధి: రెండేళ్లు.
3. డిప్లొమా: బిజినెస్ మేనేజ్‌మెంట్/ రిటైల్ మార్కెటింగ్/ ట్యాలీ/ కంప్యూటర్ అప్లికేషన్స్/ ఇంగ్లిష్ లాంగ్వేజ్ టీచింగ్/ గైడెన్స్ అండ్ కౌన్సెలింగ్/ పీడీ అండ్ సి స్కిల్స్. వ్యవధి: ఒక ఏడాది
4. సర్టిఫికెట్: లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్
5. ఓరియెంటేషన్ ప్రోగ్రాం: మిమిక్రీ/ ఓకల్ మ్యూజిక్/ ఇన్‌స్ట్రుమెంటేషన్ మ్యూజిక్/ సాఫ్ట్ స్కిల్స్. వ్యవధి: 3 నెలలు
అర్హత: కోర్సును అనుసరించి పదో తరగతి, ఇంటర్, డిగ్రీ.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 11-09-2023.
వెబ్‌సైట్: http://sdlceku.co.in/

కాళోజీ వర్సిటీలో బీఎస్సీ నర్సింగ్

బీఎస్సీ నర్సింగ్ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తూ కాళోజీ ఆరోగ్య విశ్వవిద్యాలయం ప్రకటన విడుదల చేసింది.
అర్హత: ఇంటర్మీడియట్ (బోటనీ, జువాలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ) లేదా ఇంటర్మీడియట్ ఒకేషనల్ కోర్సు ఉత్తీర్ణులై ఉండాలి. టీఎస్ ఎంసెట్-2023 ర్యాంకు సాధించి ఉండాలి.
వయసు: 31-12-2023 నాటికి 17 సంవత్సరాలు నిండి ఉండాలి.
ఎంపిక: టీఎస్ ఎంసెట్-2023 ర్యాంకు, రిజర్వేషన్ ఆధారంగా.
రిజిస్ట్రేషన్ ఫీజు: రూ.2,500 (ఎస్సీ/ఎస్టీ అభ్యర్థులకు రూ.2000). **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** 31-08-2023.
వెబ్‌సైట్: https://www.knruhs.telangana.gov.in/

పోస్ట్ బేసిక్ బీఎస్సీ నర్సింగ్

రెండేళ్ల వ్యవధి ఉండే పోస్ట్ బేసిక్ బీఎస్సీ నర్సింగ్ డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తూ కాళోజీ ఆరోగ్య విశ్వవిద్యాలయం ప్రకటన విడుదల చేసింది.
అర్హత: ఇంటర్‌తో పాటు జీఎన్ఎం కోర్సు ఉత్తీర్ణులైన మహిళలు
వయసు: 02-01-2003 నాటికి 21 సంవత్సరాలు నిండి ఉండాలి.
ఎంపిక: ఇంటర్, జీఎన్ఎం విద్యార్హతల్లో సాధించిన మార్కులు, రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఆధారంగా.
రిజిస్ట్రేషన్ ఫీజు: రూ.2,500 (ఎస్సీ/ఎస్టీ అభ్యర్థులకు రూ.2000). **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** 31-08-2023.
వెబ్‌సైట్: https://www.knruhs.telangana.gov.in/

ప్రభుత్వం ఉద్యోగాలు

రైట్స్ లిమిటెడ్‌లో..

గుడ్‌గావ్‌లోని రైట్స్ లిమిటెడ్ రెగ్యులర్ ప్రాతిపదికన 16 జూనియర్ అసిస్టెంట్ (హెచ్‌ఆర్) పోస్టుల నియామకానికి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
అర్హత: ఏదైనా విభాగంలో గ్రాడ్యుయేషన్.
వయసు: 01.08.2023 నాటికి 30 సంవత్సరాలు మించకూడదు.
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూల ఆధారంగా.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 04.09.2023.
వెబ్‌సైట్: https://www.rites.com/

నిట్‌లో నాన్ టీచింగ్ పోస్టులు

కాలికట్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (నిట్) 150 నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
● జూనియర్ ఇంజినీర్- 7 ● సూపరింటెండెంట్- 10 ● టెక్నికల్ అసిస్టెంట్- 30 ● లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ అసిస్టెంట్- 3 ● సీనియర్ అసిస్టెంట్- 10 ● సీనియర్ టెక్నీషియన్- 14 ● జూనియర్ అసిస్టెంట్- 24 ● టెక్నీషియన్- 30 ● ఆఫీస్ అటెండెంట్- 7 ● ల్యాబ్ అటెండెంట్- 15
అర్హత: పోస్టును అనుసరించి 12వ తరగతి, సంబంధిత విభాగంలో డిప్లొమా, డిగ్రీ.
ఎంపిక: రాత పరీక్ష, స్కిల్ టెస్ట్ తదితరాల ఆధారంగా.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 06-09-2023.
వెబ్‌సైట్: https://nitc.ac.in/

వాక్ ఇన్ ఇంటర్వ్యూ

కేవీకే కంపసాగర్‌లో యంగ్ ప్రొఫెషనల్స్

నల్గొండ జిల్లా కంపసాగర్‌లోని కృషి విజ్ఞాన కేంద్రం 8 యంగ్ ప్రొఫెషనల్ పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
● యంగ్ ప్రొఫెషనల్-1: 07 ● యంగ్ ప్రొఫెషనల్-2: 01
అర్హత: డిప్లొమా/ గ్రాడ్యుయేట్/ పీజీ (అగ్రికల్చర్ సైన్సెస్)తో పాటు పని అనుభవం ఉండాలి.
ఇంటర్వ్యూ తేదీ: 28.08.2023.
స్థలం: కృషి విజ్ఞాన కేంద్రం, కంపసాగర్.
వెబ్‌సైట్: https://www.pjtsau.edu.in/

తాజా ఇంటర్న్‌షిప్‌లు

విజయవాడలో

గ్రాఫిక్ – వీడియో ఎడిటింగ్

సంస్థ: సక్సీడో స్టైపెండ్: నెలకు రూ.5,000-15,000 దరఖాస్తు గడువు: ఆగస్టు 30
అర్హతలు: అడోబ్ ఆఫ్టర్ ఎఫెక్ట్స్, ఇలస్ట్రేటర్, ఫొటోషాప్, ప్రీమియర్ ప్రో, కేన్వా నైపుణ్యాలు
☛ internshala.com/i/4007b9

విశాఖపట్నంలో

మెకానికల్ ఇంజినీరింగ్

సంస్థ: ఇన్నోవేషన్ డిజైన్ కోషెంట్
స్టైపెండ్: నెలకు రూ.10,000-20,000
దరఖాస్తు గడువు: ఆగస్టు 30
అర్హతలు: అడోబ్ ఫొటోషాప్, ఆటోక్యాడ్, ఆటో డెస్క్ సీఏఫ్‌డీ, డిజైన్ థింకింగ్, ప్రొడక్ట్ లైఫ్‌సైకిల్ మేనేజ్‌మెంట్, ప్రొడక్ట్ మేనేజ్‌మెంట్, సాలిడ్‌వర్క్స్, యూజర్ ఇంటర్‌ఫేస్ డెవలప్‌మెంట్
☛ internshala.com/i/bb615d

డిజిటల్ మార్కెటింగ్

సంస్థ: బాలాజీ హైకెమ్ ఎల్ఎల్పీ
స్టైపెండ్: నెలకు రూ.5,000-10,000
దరఖాస్తు గడువు: ఆగస్టు 28
అర్హతలు: డిజిటల్ మార్కెటింగ్, సేల్స్
☛ internshala.com/i/d2022c

వరంగల్‌లో

బిజినెస్ డెవలప్‌మెంట్

సంస్థ: హెలియోస్ సాఫ్ట్ సొల్యూషన్స్
స్టైపెండ్: నెలకు రూ.3,000-8,000
దరఖాస్తు గడువు: ఆగస్టు 30
అర్హతలు: డిజిటల్, ఈమెయిల్ మార్కెటింగ్, ఇంగ్లిష్ మాట్లాడటం, ఎంఎస్-ఎక్సెల్, సోషల్ మీడియా మార్కెటింగ్ నైపుణ్యాలు
☛ internshala.com/i/199c52

చెన్నై, విశాఖల్లో

ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్

సంస్థ: జీ2వీ సోలార్ సొల్యూషన్స్
స్టైపెండ్: నెలకు రూ.4,000-6,000
దరఖాస్తు గడువు: ఆగస్టు 30
అర్హతలు: డిజైన్ థింకింగ్, ఇంగ్లిష్, ఎంఎస్-ఎక్సెల్, ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్, తమిళం, తెలుగు మాట్లాడటంలో నైపుణ్యం
☛ internshala.com/i/317d90

క్రీడల్లో రాణిస్తే కొలువొస్తుందా?

మా అమ్మాయి ఇంటర్ చదువుతోంది. క్రికెట్ బాగా ఆడుతోంది, కోచింగ్ తీసుకుంటోంది. క్రీడల్లో రాణిస్తే డిగ్రీ తర్వాత ప్రభుత్వ ఉద్యోగం త్వరగా వస్తుందా? - పద్మజ

■ క్రీడల్లో రాణించినవారికి కొన్ని ప్రభుత్వ ఉద్యోగాల్లో స్పోర్ట్స్ కోటాలో కొలువులు లభించే అవకాశం ఉంది. కాకపోతే, అక్కడ కూడా చాలా పోటీ ఉంది. వివిధ రకాల క్రీడల్లో పాల్గొనే రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులు ఈ కొలువుల కోసం పోటీ పడుతుంటారు. అంతర్జాతీయ, జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొంటే, ప్రభుత్వ ఉద్యోగం వచ్చే అవకాశాలు ఎక్కువ. పోలీస్ ఉద్యోగాల్లో కూడా క్రీడాకారులకు రిజర్వేషన్ ఉంది. కానీ, వారు పాల్గొన్న క్రీడల స్థాయిని బట్టి వెయిటేజి ఉంటుంది. క్రీడాకారులకు రిజర్వేషన్ ఉన్నప్పటికీ, పోటీ పరీక్షలు రాయాల్సి ఉంటుంది. క్రీడా రంగంలో రాణించడంతో పాటు, పోటీ పరీక్ష లోనూ మంచి మార్కులు పొందితేనే ఉద్యోగావకాశాలు మెరుగవుతాయి. కొన్ని ప్రభుత్వరంగ సంస్థలు మాత్రమే అంతర్జాతీయ/ జాతీయ క్రీడాకారులకు పరీక్షతో సంబంధం లేకుండా ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నాయి.



క్రీడల్లో మెరుగ్గా ఉంటూ కూడా, చదువును అశ్రద్ధ చేయకుండా చూడండి. క్రీడలతో మాత్రమే ఉద్యోగం రావాలంటే, ఆ క్రీడలో మీ అమ్మాయి దేశవ్యాప్తంగా ఉన్న క్రీడాకారుల్లో మెరుగైన స్థానంలో ఉండాలి. మీ అమ్మాయికి క్రీడలంటే ఇష్టం కాబట్టి, ఉద్యోగంతో సంబంధం లేకుండా ప్రోత్సహించండి. క్రీడల్లో మంచి స్థాయికి చేరుకొంటే, ప్రభుత్వ ఉద్యోగం మాత్రమే కాకుండా, క్రీడా రంగంలో కూడా మంచి ఉపాధి అవకాశాలుంటాయి.

– ప్రొ. బెల్లంకొండ రాజశేఖర్,
కెరియర్ కౌన్సెలర్

ఐటీఐతో నేవీలోకి!

భారత నౌకాదళం 362 ట్రేడ్స్‌మెన్ మేట్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేసింది. పదోతరగతి అనంతరం ఐటీఐ కోర్సులు పూర్తిచేసినవారు వీటికి పోటీ పడవచ్చు. ఆబ్జెక్టివ్ పరీక్షలో ప్రతిభతో నియామకాలు చేపడతారు. ఎంపికైనవారు అండమాన్ అండ్ నికోబార్ కమాండ్‌లో విధులు నిర్వర్తించాలి. వీరికి లెవెల్-I స్కేలు వేతనం దక్కుతుంది.

ట్రేడ్స్‌మెన్ మేట్ పోస్టులపై ఆసక్తి ఉన్నవారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. పెద్ద మొత్తంలో దరఖాస్తులు వస్తే పదో తరగతి మార్కుల మెరిట్ ప్రకారం ఒక్కో ఖాళీకి 25 మందిని చొప్పున పరీక్ష రాయడానికి అవకాశం కల్పిస్తారు.

వంద మార్కులకు ఆబ్జెక్టివ్ పద్ధతిలో పరీక్ష నిర్వహిస్తారు. ప్రతి ప్రశ్నకూ ఒక మార్కు. ఇందులో జనరల్ ఇంటెలిజెన్స్ అండ్ రీజనింగ్ 25, న్యూమరికల్ ఆప్టిట్యూడ్/ క్వాంటిటేటివ్ ఎబిలిటీ 25, జనరల్ ఇంగ్లిష్ అండ్ కాంప్రహెన్షన్ 25, జనరల్ అవేర్‌నెస్ 25 ఆబ్జెక్టివ్ ప్రశ్నలు వస్తాయి. ప్రశ్నపత్రం ఇంగ్లిష్, హిందీ మాధ్యమాల్లో ఉంటుంది. వ్యవధి 2 గంటలు. పరీక్షలో విజయవంతమైతే, వైద్య పరీక్షలు నిర్వహించి, ఉద్యోగంలోకి తీసుకుంటారు.

ప్రశ్నలు ఏ అంశాల్లో?

జనరల్ ఇంటెలిజెన్స్ అండ్ రీజనింగ్: మ్యాథ్స్ ఆపరేషన్స్, సిరీస్, ఆడ్‌మెన్ అవుట్, లాజికల్ వెన్ డయాగ్రమ్‌లు, ఎనాలజీ, వర్డ్ బేస్డ్ ప్రాబ్లమ్స్, ప్రాబ్లమ్ సాల్వింగ్, డ్రాయింగ్ ఇన్‌ఫరెన్స్, కోడింగ్ డీకోడింగ్, నాన్ వెర్బల్ రీజనింగ్ నుంచి ప్రశ్నలు వస్తాయి.

క్వాంటిటేటివ్ ఎబిలిటీ: నంబర్ సిస్టమ్స్, టైమ్ అండ్ వర్క్, రేషియో అండ్ ప్రపోర్షన్, సరాసరి, లాభనష్టాలు, రాయితీ, శాతాలు, కాలం-దూరం, వడ్డీలు, స్టాటిస్టికల్ చార్టులు, చలనజ్యామితి, త్రికోణమితిల్లో ప్రశ్నలు ఉంటాయి.

జనరల్ ఇంగ్లిష్ అండ్ కాంప్రహెన్షన్: పదసంపద, వ్యాకరణం, వాక్య నిర్మాణం, సమానార్థాలు, వ్యతిరేక అర్థాలు, వాడుక...తదితర అంశాల నుంచి అడుగుతారు.



జనరల్ అవేర్‌నెస్: పొరుగు దేశాలతో భారత్ సంబంధాలు, క్రీడలు, చరిత్ర, సంస్కృతి, భౌగోళికాంశాలు, భౌతిక, రసాయనశాస్త్రాలు, పర్యావరణం, ఆర్థిక, వర్తమాన అంశాలు, విధివిధానాలు, భారత రాజ్యాంగం, సైన్స్ పరిశోధనల నుంచి ప్రశ్నలు వస్తాయి.

ఈ ప్రశ్నలన్నీ సాధారణ స్థాయిలోనే ఉంటాయి. వీటికి జవాబులు గుర్తించడానికి ప్రత్యేక ప్రావీణ్యం అవసరం లేదు. 8,9,10 తరగతుల మ్యాథ్స్, సైన్స్, సోషల్, ఇంగ్లిష్ పుస్తకాలు బాగా చదువుకుంటే అధిక మార్కులు సాధించవచ్చు. ఇప్పటికే బ్యాంకు, రైల్వే పరీక్షలకు సన్నద్ధమవుతున్నవారు ఈ పరీక్షను సులువుగానే ఎదుర్కోగలరు.

విధులు, వేతనం..

ఉద్యోగంలో చేరినవారికి రూ.18,000 మూలవేతనం లభిస్తుంది. డీఏ, హెచ్‌ఆర్ఏ.. అన్నీ కలిపి రూ.30 వేల వరకు ప్రారంభ వేతనం పొందవచ్చు. వీరు ప్రధానంగా సబ్‌మెరైన్లు, షిప్పుల ఉత్పత్తి/నిర్వహణ విధుల్లో పాల్గొంటారు. వీటికి సంబంధించిన వివరాలు నమోదు, ఫైళ్లను తీసుకెళ్లడం, కార్యాలయం, ఫర్నిచర్, పార్కులు మొదలైనవి శుభ్రపరచడం.. తదితరాలు వీరి బాధ్యతల్లో భాగం. అలాగే కార్యాలయాల్లో చేయాల్సిన నాన్ క్లరికల్ సహాయక కార్యక్రమాల్లో వీరు భాగమవుతారు.
మొత్తం ఖాళీలు: 362
అర్హత: పదోతరగతితోపాటు నిర్దేశిత ట్రేడుల్లో ఐటీఐ సర్టిఫికెట్ అవసరం. 52 ట్రేడుల్లో ఎందులోనైనా ఏడాది లేదా రెండేళ్ల కోర్సు పూర్తి చేసుకున్నవారు దరఖాస్తు చేసుకోవచ్చు.
వయసు: సెప్టెంబరు 25, 2023 నాటికి 18-25 ఏళ్లలోపు ఉండాలి. ఎస్సీ, ఎస్టీలకు ఐదేళ్లు; ఓబీసీలకు మూడేళ్లు, దివ్యాంగులకు పదేళ్లు గరిష్ఠ వయసులో సడలింపులు వర్తిస్తాయి.
ఆన్‌లైన్ దరఖాస్తులు: ఆగస్టు 26 ఉదయం 10 గంటల నుంచి, సెప్టెంబరు 25 సాయంత్రం 5 గంటల వరకు స్వీకరిస్తారు.
పరీక్ష తేదీ: తర్వాత ప్రకటిస్తారు. ఈ సమాచారం ఈమెయిల్, మొబైల్‌కు అందుతుంది. పరీక్షను పోర్ట్ బ్లెయిర్‌లో నిర్వహిస్తారు.
**వెబ